క్లుప్తంగా

కల్యాణం.. కమనీయం



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

గుడిహత్నూర్: మండల కేంద్రంలో అతి పురాతన శివాలయంలో శనివారం సప్తాహ ముగింపు వేడుకలో భాగంగా శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. సాయంత్రం 6:05 నిమిషాలకు శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గౌరవకర్త వామన్ గిత్తే కుటుంబసభ్యు లు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గోడం నగేశ్, భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

ఆదిలాబాద్‌రూరల్: ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండి నిరంతరం ప్రశ్నించే గొంతుక ఆత్రం సక్కును పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఎంపీపీ గండ్రత్ రమే శ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. శనివారం మండలంలోని పిప్పల్‌ధరి, దహిగూ డ, మామిడికోరీ గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సెవ్వా జగదీష్, ఆరె నరేశ్, భూమన్న, సుదర్శన్, బు చ్చన్న, కిష్టయ్య, మధు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్య లు తీసుకుంటున్నామని పట్టణ ప్రత్యేకాధికారి, జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి వెంకటే శ్వర్లు అన్నారు. శనివారం ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని టైలర్స్‌కాలనీ, బంగారు గూడ, ఫిల్టర్ బెడ్, శివాజీచౌక్ ప్రాంతాలను సందర్శించారు. ఆయా కాలనీల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరు, చేతిపంపుల్లోని నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రజలు తాగునీటి సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసు కురావాలని సూచించారు.

విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లాలో విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కోరారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆమెను కలిసి విన తిపత్రం అందజేశారు. కుమరం భీం పేరుతో స్టడీ సర్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల న్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాహుల్, సిడాం సాయికుమార్, కుమ్ర అశోక్, అశోక్, నవీన్, సత్యనారాయణ, సంతోష్, అన సూయ, అశ్విని పాల్గొన్నారు.

ఎంగిలి విస్తారాకులు ఎత్తిన ఎమ్మెల్యే

గుడిహత్నూర్: మండల కేంద్రంలో శనివారం శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. దీంతో భక్తులు పంక్తిగా కూర్చుకొని ప్రసాదం స్వీకరిం చారు. అప్పటికే గుడి నుంచి వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఖాళీగా వదిలిన విస్తారాకులను చేతిలో తీసుకొని బయట పడేశారు. స్థానికులు వద్దని చెప్పినా నిరాకరించి.. ఇలాంటి సేవ చేసే అదృష్టం అందరికీ రాదు.. అంటూ తన పని కానిచ్చారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని ఇందిరానగర్ లో పేకాట ఆడుతున్న పలువురిని టుటౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పక్కా సమాచారం మేరకు ఎస్సై రమణారెడ్డి, ఏఎస్సై ముకుంద్‌రావు, కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డి, నరేందర్‌లు ఘటన స్థలానికి చేరుకుని పట్టుకు న్నారు. వారి నుంచి రూ.3030 నగదు, ఐదు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఇద్దరిపై కేసు

ఇచ్చోడ: మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన శివరాత్రి నర్సమ్మను కత్తితో గాయప రిచిన బొర్ర విజయ్, ఇనాజ్ షేక్ అహ్మద్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడిం చారు. శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల ప్రాం తంలో నర్సమ్మ ఇంటికి వెళ్లి డబ్బులు ఇవ్వ మని బెదిరించి కత్తితో గాయపరిచారు. మహి ళను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. నర్స మ్మ అల్లుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి స్వాధీనం

తాంసి: భీంపూర్ మండలంలో అక్రమంగా విక్రయిస్తున్న పది కిలోల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భీంపూర్ ఎస్సై ప్రదీప్ కుమార్ సిబ్బందితో కలిసి మండలం లోని పలు గ్రామాల్లో శనివారం తనిఖీలు చేప ట్టారు. ఆయా గ్రామాల్లో గంజాయి విక్రయి స్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసు కొని వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.2లక్షల వర కు ఉంటుందని పోలీసులు తెలిపారు.

గుడి పేరుతోనే.. గుడిహత్నూర్

గుడిహత్నూర్, బజార్‌హత్నూర్, తాడేహత్నూర్, ఉట్నూర్, జైనూర్ ఇలా అనేక గ్రామాలకు ఒకొక్క చరిత్ర ఉంది. అయితే ఆయా గ్రామాల ప్రజలకు మాత్రం వాటికి పేర్లు ఎలా వచ్చాయో తెలియదు. కానీ గుడి హత్నూర్ వీటన్నింటిలో చాలా ప్రత్యేకంగా నిలుస్తోంది.

– గుడిహత్నూర్

- మండల కేంద్రానికి పేరు తెచ్చిన ప్రాచీన శివాలయం
- మహిమ గల మహేశ్వరుడిగా ప్రసిద్ధి
- ఏటా వైభవంగా శివపార్వతుల కల్యాణం



రాతిస్తంభాలతో నిర్మించిన శివాలయం

మండల కేంద్రంలో అతి ప్రాచీన శివాలయం ఉం ది. దీనిని కాకతీయుల కాలంలో నిర్మించారు. ఆల య నిర్మాణ శైలీ ఇప్పటికీ అబ్బురపరచే విధంగా ఉంది. రాతితో చెక్కిన 24 స్తంభాలను ఆలయ ని ర్మాణానికి వాడారు. ఇలా మొత్తం గుడిని రాతితో కట్టారు. పరిశీలకులు ఈ నిర్మాణ శైలీని 'హెమడ్‌పంక్తి' నిర్మాణంగా పేర్కొంటు న్నారు. గర్భగుడి స్వాగత తోరణంలో వినాయ కుడు, గర్భగుడిలో న ల్ల రాతితో చెక్కిన శివలిం గం, నాగ విగ్రహం ఉండగా.. శివలింగానికి ఎదు రుగా కూర్చున్న నందీ విగ్రహాలు ఉట్టిపడేలా ఉన్నాయి. ఎడమ వైపున కోనేరు ఉంది. గర్భగుడి లో అఖండ జ్యోతి కొన్ని దశాబ్దాల కాలంగా ఆరి పోకుండా వెలుగుతూనే ఉంది.

సుమారు 300 ఏళ్ల క్రితం..

గత 3 శతాబ్దాల క్రితం గుడిని చూసి కొంత మం ది మరాఠీలు గుడి చుట్టు పక్కన నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగించారు. అదే క్రమంలో అటవీ ప్రాంతమైన ఈ ప్రాంతాన్ని చదును చేసుకొని సాగుభూమిగా మార్చుకొని కొంత మంది మరాఠీ కుంటుంబాలు ఇక్కడే స్థిర పడ్డారు. కాలక్రమేణా గుడి వద్దకు భక్తులు రావడం పెరిగింది. దీంతో ప్రతీ శుక్రవారం ఇక్కడ సంత నిర్వహించే వారు. కాకతీయుల



గర్భగుడిలోని శివలింగం



శోభాయాత్రలో పాల్గొన భక్తులు

పరిపాలన అనంతరం జరిగిన పరిణామాల్లో ఆదిలాబాద్, ఉట్నూర్, గుడిహత్నూర్, మహారాష్ట్రలో కిన్వట్ తాలూకా, అటు చంద్రపూర్ జిల్లా వరకు గోండు రాజులు పరిపాలించారని చరిత్రకారులు చెబుతున్నారు. వీరి పాలన అనం తరం సైతం గుడిహత్నూర్ పరిసర ప్రాంతాల్లో గోండులు నివాసముండే వారు. స్థానికులతో పాటు వీరు గుడి వద్ద నిర్వహించే సంతకు వచ్చి ధాన్యాలు, తయారు చేసిన వస్తువులు అమ్మేవారు.

గుడి వల్లే ఆ పేరొచ్చింది..

ప్రతీ వారం గుడి వద్ద సంత జరగడంతో ఒకరి అవసరాలు ఒకరు తీర్చుకుంటూ ప్రజలు సాగించేవా రు. అయితే మండల కేంద్రానికి అప్పట్లో ఆదివాసీ ప్రజలు కాలిన డక వచ్చేవారు. తాము ఎక్కడ కలిసేది? అనే ప్రశ్నగా మారేదీ. దీంతో ఆదివాసీలు తాము గుడి వద్ద జరిగే సంత (హాటుం) వద్ద అంటే గుడిహాటుం వద్ద కలుద్దాం అం టూ మాట్లాడుకునే వారు. ఇక్కడ గుడి ఉం డడంతో (గుడి) సంత జరగడం హాటూం (గోండీ బాషలో సంతను హాటూం అం టారు). ఇక్కడి వరకు గుడిహాటూంగా మారింది. మరి ఈ నూర్ ఎలా వచ్చింది? అని ప్రశ్నిస్తే.. నిజాం పాలనలో గుడి హాటూం గానే ఉన్నా.. అప్పటి అధికారులు మాత్రం దీనిని గుడిహత్నూర్‌గా మార్చా రని ప్రజలు చెబుతున్నారు.

భక్తులు నమ్మిన దేవుడు

సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి వచ్చి వారి మొక్కులు చెల్లించుకుంటారు. సప్తాహ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వ హించడం వారం రోజులు ప్రతీ ఇంట్లో పం డుగలా ఉంటుంది. కల్యాణానికి సుమారు 10వేల భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం . దశాబ్ధాల కాలంగా ఈ ఆలయానికి చైర్మన్‌గా ఉంటూ భోలేనాథుడికి సేవ చేయడం నాపూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా.

– ధర్మపాల్ అగర్‌వాల్, ఆలయ కమిటీ చైర్మన్ గుడిహత్నూర్

సీఎం సభ విజయవంతం చేయండి

నేరడిగొండ: సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవం తం చేయాలని కాంగ్రెస్ మండల కన్వీనర్ ఆడె వసంత్‌రావు కోరారు. శనివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగు ణ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహి రంగ సభలో మాట్లాడుతారని తెలిపారు. నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, జాదవ్ కపిల్‌దేశ్, కుంట శం కర్, తొడసం శంకర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవం తం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ దాఖలు అనంతరం సభ ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న ఆడె వసంత్‌రావు

తలమడుగు: ఈనెల 22న ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే సీఎం సభను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి కోరారు. శనివారం ఏర్పా టు చేసిన కార్యకర్తల సమాశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినే షన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. కార్యకర్త లు, నాయకులు, అభిమానులు భారీ ఎత్తున తర లిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, నాయకుల ప్రకాష్ రావు, బాపన్న, నరేశ్, పోశె ట్టి, నారాయణ పాల్గొన్నారు.

'అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు'

తాంసి: ఉపాధిహామీ పనుల్లో సిబ్బంది, ఫీల్డ్ అసి స్టెంట్ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్‌డీవో అడిషనల్ పీడీ కుటుంబరావు అన్నారు. తాంసి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం 14వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 13 పంచాయతీల పరిధిలో 2023–24 వరకు చేపట్టిన 235 పనులకు సంబంధించి 1కోటి 61 లక్షలపై సమీక్ష నిర్వహించారు. పలు గ్రామాల్లో చేపట్టిన పనుల వివరాలను చదివి విని పించారు. పలు గ్రామాల్లో సంతకాలు లేకుండా బి ల్లులు చెల్లించినట్లు గుర్తించారు. లీమ్‌గూడ ఆదివా రం సైతం పనులు చేసినట్లు బిల్లుల చెల్లింపు జరి గినట్లు గుర్తించారు. తాంసిలో చనిపోయిన వ్యక్తి పే రిట ఐదు వారాల పాటు రూ. 2934 చెల్లించినట్లు



మాట్లాడుతున్న అడిషనల్ పీడీ కుటుంబరావు

ఆడిట్ బృందం గుర్తించారు. వారి నుంచి అధికారు లు రికవరీ చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెం ట్లు సైతం కూలీల సంఖ్య పెంచే విధంగా చూడా లని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ కృష్ణారా వు, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంపీవో స్వప్న శీల, ఎస్టీఎం వేణు, డీఆర్‌పీ కవిత, వీణా, ఏపీవో విజ య, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి అమరవీరులకు నివాళి

ఇంద్రవెల్లి: 1981లో ఇంద్రవెల్లిలో జరిగిన సభకు సారథ్యం వహించిన ఉద్యమ సారథి తుమ్మగూడ గ్రామానికి చెందిన తొడసం కట్టి స్మారక జెండా వద్ద శనివారం ఉదయం తుమ్మగూడ గ్రామస్తులు నివాళులర్పించారు. సంప్రదాయ వాయిద్యాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో తుమ్మగూడ గ్రామ పటేల్ సోయం మాన్కు, రాంనగర్ పటేల్ హేరే కుమ్ర రామారావ్, కోవ రాజేశ్వర్, హనుమంత్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని సానాల గ్రామంలో కుమురంభీం విగ్రహం వద్ద ఆదివాసీలు ఇంద్రవెల్లి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. 1981లో పోలీసులకు, ఆదివాసీలకు మాటమాట పెరిగి యు



నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

ద్ధ వాతావరణం నెలకొందని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న, తొడసం లక్ష్మణ్, సార్‌మేడి రాయసీడ మిస్రు, గీతా, గాజుల పోతన్న, శంభు, సీతారాం, తులసీరాం, భీంరావు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదివితే సీటు సాధించవచ్చు

ఆదిలాబాద్‌టౌన్: ప్రణాళిక ప్రకారం చదివితే గురు కులాల్లో సీటు సాధించవచ్చని డీఈవో ప్రణీత అ న్నారు. పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశా లకు చెందిన బ్రహ్మ, అర్జున్, సీతారాం, నరేశ్ విద్యార్థులు గురుకులంలో సీటు సాధించగా, వారికి శనివారం డీఈవో డిక్షనరీలను అందించారు. అకా డమిక్ మానిటరింగ్ అధికారి శ్రీకాంత్ గౌడ్, ప్రత్యే కాధికారి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు గణేశ్, శకుంతల, ప్రశాంత్‌కుమార్ ఉన్నారు.

గురులాలకు విద్యార్థుల ఎంపిక

నేరడిగొండ: శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థు లు టీఎస్ గురుకులంలో అర్హత సాధించినట్లు ప్రధా నోపాధ్యాయుడు కొండ రాజేందర్ గౌడ్ తెలిపారు. శ్రీనిధి, రిత్విక్, సాయికృష్ణ, నవదీప్, అద్విత్‌లు ఎం పిక కావడం పట్ల వారిని అభినందించారు.

'కూలీల డబ్బులు కట్ చేయవద్దు'

ఆదిలాబాద్‌టౌన్: బ్యాంకర్లు ఉపాధిహామీ కూలీల డబ్బులు కట్ చేసుకోవద్దని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులకు సూచించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామానికి చెందిన ఉపా ధిహామీ కూలీల డబ్బులను పాత బకాయి కింద కట్ చేసుకోవడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువ చ్చారు. ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలోని టీజీబీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లా డారు. ఉపాధిహామీ కూలీలకు జీవనోపాధి కోసం డబ్బులు జమ అయ్యాయని, ఆ డబ్బులను కట్ చేసుకోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వెంట ఉపా ధి కూలీలు సీతారం, దౌలత్, ముకుంద్, శివ, తదిత రులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఓటుహక్కు వినియోగించుకోవాలి

నేరడిగొండ: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించు కోవాలని తహసీల్దార్ సుభాష్‌చంద్ర అన్నారు. శనివారం బోథ్ మండలంలోని వివిధ గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు.

ఫార్మాసిస్టు జిల్లా సంఘంలో మండల వాసులకు చోటు

నేరడిగొండ: ఆదిలాబాద్ జిల్లా ఫార్మాసిస్టు సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా డి.కపిల్‌కు మార్, జిల్లా స హాయ కార్యదర్శిగా సయ్యద్ ఇసాఖొద్దీన్‌లను ని యమించారు. శనివారం జిల్లా కేంద్రంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా నేరడిగొండ మం డలానికి చెందిన ఇద్దరికి చోటు దక్కింది.

విద్యతోనే మంచి భవిష్యత్

నేరడిగొండ: విద్యతోనే విద్యార్థులకు మంచి భవి ష్యత్ ఉంటుందని బోథ్ మండలం కన్గు ట్ట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నవ్వ రవి అన్నారు. కన్గుట్ట ఉన్నత పాఠశాలకు రూ.15వేలు, అలాగే ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి రూ.15వేల చొప్పున విరాళం అం దజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదపు పోశెట్టి, సతీష్, శంశొద్దీన్, నారాయ ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థుల పరిచయ వేదిక

ఎదులాపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వ త్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఈనెల 21న ఉ దయం 11 గంటలకు పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ ప్రతాప్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు తరగతులు, పరీక్ష లు, ప్రాక్టికల్స్, నిర్వహణ విధి విధానాల గురించి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పీజీ, డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్‌లో అసైన్‌మెంట్లు పంపాల్సిన విధానాన్ని తెలియజేస్తామన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

నేరడిగొండ: మండలంలోని చించోలి గ్రామా నికి కాంగ్రెస్ నాయకుడు ఆత్రం భాస్కర్ సోదరుడు ఆ త్రం రవీందర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఇన్ చార్జి మంత్రి సీతక్క శని వారం వారి నివాసా నికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. రవీందర్ చిత్రపటానికి పూ లమా లలు వేసి నివాళులర్పించారు. అలాగే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నేరడిగొండ: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని మం డల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్‌లు అన్నారు. శనివా రం బోథ్ మండలంలోని మర్లపల్లి, జీడిపల్లి, నిగిని, దివిటిపల్లి, పర్చులపల్లి, రాజన్నపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.

భీంపూర్‌లో గాలివాన బీభత్సం

తాంసి: భీంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని ధనోర, వడూర్, అర్లి(టి), అంతర్గాం, కరంజి(టి), ఇందూర్‌పల్లి, భగవాన్‌పూర్ గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. జిల్లా కేంద్రం నుంచి కరంజి(టి) వెళ్లే బస్సుకు చెట్ల కొమ్మలు పడటంతో బస్సు డ్రైవర్, కండక్టర్ ప్రయాణికుల సాయంతో తొలగించారు. భగవాన్‌పూర్ పలువురి ఇళ్ల పైకప్పులు ఎగిరిపో యాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.



భగవాన్‌పూర్‌లో ఎగిరిపోయిన రేకులు

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ఇచ్చోడ: ఎన్నికలు సమీస్తున్నందున ప్రతీ కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ప్రతీరోజు ఇంటింటా ప్రచారం చేసి, బీజేపీ పథకాలను ప్రజలకు వివరిం చాలన్నారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహిం చనున్న వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షుడు కదం బాబారావు, కొల్లూరి చంద్రశేఖర్, తాంసి జెడ్పీటీసీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

నేరడిగొండ: ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ గెలవాలని నాయకులు మండుటెండ



కార్యకర్తలతో మాట్లాడుతున్న గోడం నగేశ్

లో ఎన్నికల ప్రచారం చేశారు. శనివారం బోథ్ మం డలంలోని చింతగూడ, నేరేడిపల్లి, లక్ష్మీంపూర్, గురు దేవ్ నగర్, బాబేరాతండా గ్రామాల్లో పర్యటిం చారు. కార్యక్రమంలో నాయకులు సాకటి దశరథ్, జీవీ రమణ, రవీందర్, సుభాష్ సూర్య, లాడేవార్ తుకారాం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్య మని, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మావల గ్రామ పంచాయతీలో ఇంటిం టికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు ధర్మ పురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, నాగరాజు, సురేశ్, ప్రభాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: బోథ్ మండలంలోని కోటా(కె) గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ స్టిక్కర్లు పంపిణీ చేశారు. మహిళలు, ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గజానంద్, పవన్, బాలాజీ, గాజుల పోతన్న, అనిల్, అరుణ, విజయ భాస్కర్ రెడ్డి, బాసెట్టి సుదర్శన్, కసురే పోతన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన పలువురు యువకులు శనివారం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక ప్రజాసేవభవన్‌లో జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతిం చారు. కార్యక్రమంలో నాయకులు షకీల్, గంగాధ ర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో 40 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, నాయకులు లాజర్, దేవానందం, రాజేశ్వర్, షేక్ సలీం, ఇమ్రాన్, అయ్యూబ్ ఖాన్, నిసార్, మహబూబ్ పాల్గొన్నారు.

సఖీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: మహిళలు సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సఖీ కేంద్రం నిర్వాహ కులు సూచించారు. శనివారం మావల మండలం లోని పలు ప్రాంతాల్లో ఉపాధిహామీ మహిళ కూలీల తో, పట్టణంలోని బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ సెంటర్ లో మహిళలతో సఖీ కేంద్రం సైకో సోషల్ కౌన్సిలర్ లావణ్య, లీగల్ కౌన్సిలర్ సంఘ మిత్రలు మాట్లా డారు. కౌన్సెలింగ్ సేవలు, న్యాయ, పోలీస్ సహా యంతో పాటు వైద్యసేవలు అందించడం జరుగు తుందన్నారు. అలాగే తాత్కాలిక వసతి కల్పించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ భూమన్న, ఉపాధి హామీ కూలీలు, ఆయా కోచింగ్ సెంటర్‌ల అధ్యాపకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులు నిబంధనలు పాటించాలి

ఎదులాపురం: హజ్‌యాత్ర ఎంతో పవిత్రమైనదని, యాత్రకు వేళ్లే వారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యు లు మౌలన ముఫ్తీ ఇలియాజ్ అహ్మద్ హమీద్ ఖస్మీ అన్నారు. హజ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సెం ట్రల్ గార్డెన్‌లో యాత్రికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, మాస్టర్ ట్రైనర్ సయ్యద్ మజర్ ఖస్మీతో కలిసి యాత్రికులకు నిబంధనలు, హజ్‌లో చేయకూడని అంశాలను వివరించారు. ఎలాంటి సందేహాలున్నా సొసైటీ తరపున నివృత్తి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తవక్కల్, నిర్మల్ అధ్యక్షుడు షేక్ హయత్, జావిద్ హుస్సేన్, అబ్దుల్ రహేమాన్, మహ్మద్ ఆసిఫ్, అమీమ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.